# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 24
13-6-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# పి సి సి - అసెంబ్లీ పార్టీల మధ్య ఘర్షణ?

## వెంగళరావు వైదొలగితే అధ్యక్షు డెవరు?


మా ప్రత్యేక
రాజకీయ విలేఖరి


ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ జలగం వెంగళరావు సాధించిన సాఫల్యం కంటె పెంపొందించిన అనైక్యతే ఎక్కువని సర్వ కాంగ్రెస్ జనాభిప్రాయం. ముఠాలు, ముఠాతత్వాలు ఆయన హయాంలో కరిగిపోవటంకంటే కరడుకట్టడమే ఎక్కువనికూడా వారి అభిప్రాయం. ప్రదేశ్ కాంగ్రెస్, శాసనసభ కాంగ్రెస్ పార్టీలమధ్య పూర్వం వున్న స్నేహ సౌహార్ద్ర పరస్పర సహకార సమైక్య సంబంధాలు వెంగళరావు గారి హయాంలో మృగ్యమైపోయాయి. ఇరువురి మధ్య సత్సంబంధాలు లేకపోవడమే కాదు, ఒక విధంగా ఘర్షణకూడా వున్నదనేది విషయజ్ఞులమాట. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రధాని రాజీవ్ గాంధీ ఏ వుద్దేశ్యంతో వెంగళరావును ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించారో అది నెరవేరకపోగా, వెంగళరావు గారు అగ్రనాయకత్వానికి పూర్తిగా అభంగం కల్గించారని వున్నతవర్గాల నుండి తెలుస్తున్నది.

రేపు 19 తేది శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయబడి వుంది. ఈ సమావేశం బాగారెడ్డిగారు తనంతటతానుగా ఏర్పాటు చేసిందికాదు; హైకమాండు ఆదేశం మేరకు ఏర్పాటు చేశారు. అసలు ఈ సమావేశాన్ని ఇంకా ముందుగా ఏర్పాటు చేయమన్నారని, కాని మరుకుదనంలో 'సిరి' అయిన బాగా రెడ్డి నత్యంగిత్వం పిలిచ్చె, సమావేశంపిలిచే టప్పటికి ఇంతకాలం పట్టిందని ఒకరన్నారు. అది పోనీండి; అసలు హైకమాండు శాసనసభ సమావేశాన్ని ఎందుకు పిలువమన్నది? అందులో జరగబోయే చర్చలుగాని, నిర్ణయాలుగాని ఏమిటి? వీటిమీద రకరకాల వూహాగానం జరుగుతున్నది.

శాసనసభసమావేశంలో చర్చకువచ్చే విషయాలు ముఖ్యంగా రెండు వుండాలి- ఒకటి రాజ్యసభఎన్నికలలో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటుచేసినారనేఆరోపణమీద డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డితో సహా ఏడుమందికిఇవ్వబడిననోటీసు. రెండవది- విజయవాడ శాసన సభ్యుడు శ్రీ మోహనరంగారావును పార్టీనుండి సస్పెండు చేయడం. ఈ రెండువిషయాల్లోకూడా ఇటు శాసనసభపార్టీ- వెంగళరావు, అటు హైకమాండు- వెంగళరావు మధ్య ఏకాభిప్రాయం లేదు. అసలు రాజ్యసభ ఎన్నికలలో పార్టీకి వ్యతిరేకంగా చేశారని పదమూడు మందిని పార్టీనుండి తొలగించవలసిందిగా వెంగళరావు హైకమాండుకు సిఫారసుచేశారు. దానికి శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమ్మతిగాని, ఏకీభావంగాని లేవు. అగ్రనాయకత్వంకూడా వెంగళరావు సిఫారసుకు పెద్దగా విలువ ఇవ్వలేదు. మీనం మేషం లెక్కించి తీరిగ్గా ఏడుమందికి మాత్రం నోటీసులు జారీ చేసింది. బహుశా వీరిమీద చర్యకు రేపు జరగబోయే శాసనసభ కాంగ్రెస్పార్టీ సమావేశం సమ్మతించకపోవచ్చు; అటువంటి చర్యను వ్యతిరేకిస్తూ తీర్మానించవచ్చు.

చర్చకువచ్చే రెండవ సమస్య మోహనరంగారావు సస్పెన్షన్. ఒక శాసన సభ్యుడ్ని శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమ్మతి, అగ్రనాయకత్వం అనుమతి లేకుండా సస్పెండు చేయడమనేది విడ్డూరము. విపరీతమైన విషయమని కాంగ్రెస్ పెద్దలు అంటున్నారు. ఇటువంటి నిరంకుశ చర్య ఒక్క వెంగళరావుగారికే తగిందనికూడా వారు వ్యాఖ్యానిస్తున్నారు 19 తేది సమావేశం పి సి సి అధ్యక్షుని చర్యను నిరసిస్తూ మోహనరంగాకు అంత తీవ్రమైన శిక్ష అవసరం లేదని హైకమాండుకు సిఫారసు చేయ


–కొరవ 7 వ పేజీలో



నెల్లూరు జిల్లాలోని ఏకైక తెలుగు మీడియం
రెసిడెన్షియల్ హైస్కూలు

స్థాపితం : 1978

ఫోన్ : 312




శ్రీ వివేకానంద విద్యానికేతన్

- 10వ తరగతి మొదటి బ్యాచ్ లోనే 100% ఫలితాలను సాధించిన సంస్థ (1986 ఏప్రెల్)
- గత 3 సం॥ నుండి 7వ తరగతి కామన్ పరీక్షలలో 100% ఫలితాలను సాధిస్తున్న ఆదర్శ ఆవాస విద్యాలయము
- LKG నుండి 10వ తరగతి వరకు విద్యాబోధన
- ఇంగ్లీషు మీడియం స్థాయికి సమానంగా NCERT వారి పుస్తకములతో ఆంగ్లభాషా బోధన
- సంస్కృతము, యోగాసనాలు, ధ్యానము మొ॥ వానిలో అనుభవజ్ఞులచే శిక్షణ
- శిక్షణ పొందిన ఉపాధ్యాయుల బోధన, పర్యవేక్షణ
- పౌష్టిక శాకాహారము, ఆహ్లాదకరమైన ప్రేమానురాగాల వాతావరణము

వివరాలకు ఆర్. మాలకొండయ్య B.A.B.Ed..
కరస్పాండెంట్

డ్రాఫ్ట్ లేదా ఎం.ఓ. ద్వారా రు. 5/-లు పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.
అడ్మిషన్లు ఆఖరు తేది జూన్ 30






కోవూరు గ్రామపంచాయితీ కార్యాలయము

ఆర్.ఒ.సి. నం. 51/86 తేది 10-6-86

## టెండరు మరియు వేలము నోటీసు

నెల్లూరుజిల్లా కోవూరు గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే ఈ క్రింది తెలుపబడిన విధముగ సరఫరాలకు టెండర్లు 25-6-86 తేది బుధవారము మధ్యాహ్నము 3 గం॥ వరకు టెండర్లు స్వీకరించబడును ఆదేరోజు మధ్యాహ్నము 3-30 గం॥ కు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును టెండర్లు వేయదలచినవారు తేది 24-6-86 లోగా ధరావత్తు చెల్లించవలెను. రసీదులు టెండరుకు జతపరచవలయును మిగిలిన వివరములు ఆఫీసుపనివేయువేళలలో తెలుసుకొనవచ్చును మరియు వేలము పాటలు తేది 27-6-86 ఉదయం 10 గం॥కు జరుగును.

| వ. నం. | సరఫరా వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1) | వీధి విద్యుత్‌దీపములకు కావలసిన స్క్రూ బల్బులు 40 వా. 4' X 40 ట్యూబులైటు, కాపర్ చౌకులు స్టార్టర్లు, స్క్రూ హోల్డర్లు, ట్యూబులైట్లు హోల్డర్లు మరియు కాపరు వైరు 1/18 వగైరా సామానులు | రు. 200/- |
| 2) | 4' X 40 ట్యూబులైటు సెట్లు యినుప క్లాంపులు బోల్టులు నట్లు, జి.ఐ. పైపు వైరుతో సహా | 300/- |
| 3) | 250, 125 వాట్సు మరియు 250 వాట్సు ఎం.వి. ల్యాంపులు చౌకులు హోల్డర్లు వగైరా | 25/- |
| 4) | స్టేషనరీ సామానులు | 100/- |
| 5) | వాటర్ సప్లయికి కావలసిన సామానులు | 100/- |
| 6) | పి.వి.సి. పైపులు మరియు యితర సామానులు | 100/- |
| 7) | నం. 4 కుమార్ పంపు విడిభాగములు | 50/- |
| 8) | సున్నము, ఫినాయిల్, బ్లీచింగ్, చీపురుకట్టలు, గంపలు పారలు, గడ్డపారలు, బొరాలు, వగైరా సామానులు | 100/- |
| 9) | వాటరు సప్లయికి సంబంధించి బోరులు పెకిలి మరల బోర్లు దించుటకు కూలీలతోసహా అడుగు 1 కి | 100/- |
| 10) | విద్యుత్ మోటారు రీవైండింగు చేయుటకు H.P. 1 కి | 50/- |
| 11) | P.H. సిల్వెండరుకు యూనిఫారము సప్లయి చేయుట (జెన్ని కంపెనీ) పొందు | 100/- |
| 12) | P.H. సిబ్బందికి చెప్పులు సప్లయి చేయుట | 20/- |
| 13) | టైపురైటరు (ఇంగ్లీషు) రిపేరు చేయుట | 20/- |
| 14) | 20 H.P. మోటారుకు కిర్లోస్కర్ స్టార్టరు సప్లయిచేయుట కలిగిన కంపెనీ మోటారుకు ఇంపెల్లరు సప్లయి చేయుట | 50/- |

1986-87 సం॥నకు దఫాల వారీగా పంచాయితీ కార్యాలయమునకు పై వస్తువులు సప్లయి చేయవలెను.

షరా: క్రాంప్టను, వైసూర్, ఫిలిప్సు, H. M. T. కంపెనీల ఆథరైజ్డు డీలర్లు మాత్రమే పాల్గొనవలెను.

వేలము తేది 27-6-86 ఉదయం 10 గంటలకు

| | | |
|---|---|---|
| 1) | కంపోస్టు యార్డులోని కంపోస్టు గట్టు ఒక్కొక్కటి | రు 100/- |
| 2) | పంచాయితీ కార్యాలయములోని ఎరువు గట్టు | 100/- |
| 3) | పనికిరాని ఇనుప సామానులు మరియు లెడ్ల రిమ్ములు వగైరా | 50/- |
| 4) | ఎద్దులు ఒక్కొక్కటి | 100/- |

టి. రమణయ్య కార్యనిర్వహణాధికారి



కొట్టు
బాడుగకు -
నెల్లూరు చిన్నబజారులో 2 అంకణముల కొట్టు బాడుగకు ఇవ్వబడును
వివరములకు :
ఫోను నంబర్లు
**6467, 5248**



మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్‌నందు
నిమిషానికి 30 కాపీలు తీసి ఇవ్వబడును
**ఆటో జెరాక్స్**
రాధాకృష్ణ థియేటరు ఎదురు-నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649



నెల్లూరుజిల్లాలో
ఏకైక ఒరిజినల్ మరియు నమ్మకమైన
**GOOD YEAR**
బెల్టులు మరియు V. BELT లకు సంప్రదించండి!
ఆథరైజ్డ్ డీలర్:
సాధు నారాయణరావు & కో.
సంతపేట - నెల్లూరు-1.
ఫోన్: 3929



ఇల్లు అద్దెకు
ఇవ్వబడును
టెక్కేమిట్టలో నేరుగా వున్న రోడ్డులో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఆఫీసుకు ఎదురుగా, అన్ని వసతులతో కట్టించిన పెద్ద యిల్లు కాపురమునకు మాత్రమే ఇవ్వబడును.
వివరములకు అదే చోట
ఉ॥ 10-12గం.వ సా॥ 4-6 గం.వ.



**ONIDA**
Colour T. V.'s
J. V. C. JAPAN
&
Sumeet



your complete kitchen machine with 4 blade assemblies

Sales Service
శ్రీదేవి ఏజెన్సీస్
6. రాయాజీవీధి-నెల్లూరు


# పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

ఇప్పుడే డు, ఎప్పుడకూడా అక్కడ! చిన్న జలపాతం. అక్కడ స్నానంచేస్తే చేసిన పాపాలన్నీ కరిగిపోతాయని ఒక పిచ్చి పెట్టారు. అందువల్ల నా మంటా పాపాత్ములైనట్లు తిరుపతికి పోయినవా రందరూ విధిగా పాపనాశనానికిపోయి స్నానంచేసి పవిత్రులుగా సూత్నతీవి తంతో తిరిగివస్తు రేవారు. ఇప్పుడు అక్కడ ఏ నాశనమూలేదు; తిరుమలకు నీటిని సరఫరాచేసే రిజర్వాయరు వుంది. అక్కడకు పోవాలన్నా వాహనానికి ఐదు రూపాయలు వెత్తినమొట్టి వసూలు చేస్తున్నారు. తిరుపతి అంటే నే త్రివర్గం; కూర్చుంటే డబ్బు. లేస్తే డబ్బు. కదిలితే డబ్బు మెదిలితే డబ్బు.... తిరుపతికి పర్యాయపదం ఇప్పుడు డబ్బుగానే వుంది.

క్రింద తిరుపతి గోవిందరాజస్వామి, అయనదేవేరి లక్ష్మీదేవి, గోదాదేవి తేర ఆండాళ్ తేర నాంచారమ్మ వున్నారు; అబ్బ! ఎంత పెద్ద ఆలయం. ఆ మంటపాల, ఆ స్తంభాల గంభీరత ఏమి చెప్పను? అయినా ఎంతో పేదగా, దీనగా. దీనాతి దీనంగా వున్నట్టుంది. ఈస్వామి, ఈ అమ్మవార్లు బలహీనవర్గీయులు అనిపిస్తుంది. అక్కడ ఏర్పాట్లు, పరిపాలన అబందరగా, పరమ అ ధ్వాన్నంగా వున్నాయి. దర్శనానికి టికెట్లున్నాయి. కాని గోవిందరాజులు, లక్ష్మీదేవి ఆలయాల్లో అర్చకులు పారితోషికాలకోసం కల్లాలు చెల్లించేయిందుకంటూవుంటే, నాంచారమ్మ అర్చకుడు హారతికి అర్థరూపాయి సమర్పించమన్నాడు; నీ అబ్బకు వాకి అన్నారనుకోండి నోరు గలవాళ్ళు. అంటే ఈ దేవాలయం అలనాపాలనా లేకుండా వున్నందువల్ల అర్చకులు ఈ విధంగా బరితెగించారు అనిపిస్తుంది. తిరుమలలో పద్మావతీదేవి ఆలయంలో అన్నీ పద్ధతిగా వున్నాయి.

మొత్తానికి తిరుపతి అంటే అందరికీ వెంకటేశ్వరస్వామి కనిపిస్తారు; నాకు అడుగడుగునా జరిగే దోపిడి కనిపించింది. అయితే ఈ దోపిడివ్యక్తుల లాభంకోసం కాదు; స్వామిపేరుతో జరుగుతున్న ఈ దోపిడిధనం భక్తులకు, ప్రజలకే వినియోగపడుతున్నది. ఏమైనా భక్తికి ఇంత జరిమానా విధించడాన్ని, ఎంతోఆశతో గోవిందా అంటూవచ్చిన సామాన్య జనానికి తన మొహంకూడా సరిగాకనపడకుండా చేయడాన్ని ఆ వెంకటేశ్వరుడు ఎట్లా చూస్తూవూరుకున్నాడో ఆశ్చర్యం!

నాగ


ఒక్క నిముషం
మీ బిడ్డల చదువు కొరకు
స్కూళ్ళల్లో డొనేషన్లు ఇవ్వలేక బాధపడుచున్నారా?
ఎలాంటి కాపిటేషన్ ఫీజు, డొనేషన్లు లేకుండా
మా కాన్వెంటులో చేర్చుకుంటాము.
LKG మొదలు 8వ తరగతి వరకు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
శ్రీ సర్వోదయ కాన్వెంటు
బారకాసు : : నెల్లూరు.



బంపర్ డిస్కౌంట్
ప్రతి కలర్ సెట్ పై రు. 475 తగ్గింపు
ఈ అవకాశం జూన్ 30 తేది వరకే



**Dyanora**
THE ONLY AUTHORISED DEALER
RAMAKRISHNA ELECTRONICS
TRUNK ROAD · NELLORE
Phone No : 6602

# KORA

# INSTITUTE OF MEDICAL, ENGINEERING ENTRANCE

## NELLORE

## 1986 EAMCET పరీక్షలలో రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంకులు

ఇంజనీరింగ్



59వ ర్యాంకు - బి. ఆదిశేషు



87 వ ర్యాంకు - ఇంజనీరింగ్
ఇ. కిషోర్ కుమార్ రెడ్డి

| | Number | Rank | | Number | Rank |
|---|---|---|---|---|---|
| 1) బి. ఆదిశేషు | 52625 | (59) | 2) ఇ. కిషోర్‌కుమార్‌రెడ్డి | 52858 | (87) |
| 3, అర్. రామకృష్ణ | 78744 | (106) | 4) కె. శ్రీనివాసులురెడ్డి | (73011 | 112) |
| 5, సి బి, మల్లిఖార్జున | 74506 | (121) | 6) పి వి. రామకృష్ణారెడ్డి | 74254 | (140) |
| 7) ఎం. సతీష్‌కుమార్ | 73906 | (143) | 8) ఎం, దేవకుమార్‌రెడ్డి | (73312 | 153) |
| 9) డి. శ్రీనివాసులు | 75196 | (165) | 10 ఎన్. వెంకటేశ్వరరావు | 74647 | (167) |
| 11) ఎస్. సునంద | 74459 | (176) | | | |



106వ ర్యాంకు - ఇంజనీరింగ్
ఆర్. రామకృష్ణ

మెడికల్

| | | | |
|---|---|---|---|
| ౨వ ర్యాంకు | - | యం. రవిచంద్ర | ( 6642) |
| ౨౮ ,, | - | డి. వసంతలక్ష్మి | (18031) |
| 3. ,, | - | కె. సునీల్ బాబు | (18806) |
| 5/ ,, | - | సి భాస్కర్ రెడ్డి | (19603 |
| 7 ,, | - | ఎ. వి. సతీష్‌బాబు | (19497) |



2 వ ర్యాంకు - మెడిసిన్
ఎం. రవిచంద్ర - కావలి



28 వ ర్యాంకు - మెడిసిన్
డి. వసంతలక్ష్మి - నెల్లూరు

అత్యధిక శాతం ఫలితాలు: ౬౦ మెడికల్, 140 ఇంజనీరింగ్ సీట్లు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు

## మా హార్ధిక శుభాకాంక్షలు

1987 ఎంట్రెన్స్ పరీక్షలకు సాంవత్సరిక శిక్షణా తరగతులు త్వరలో ప్రారంభించెదము

బాలురకు, బాలికలకు విడివిడిగా, పరిమితంగా హాస్టలు వసతి కలదు.

**KORA**
22/451, ACHARI STREET,
Near Zilla Parishad
NELLORE-524 003 Phone: 6054

**B. VINAY BABU**
23/962/2. TEKKEMITTA,
NELLORE-524 003
Phone- 5542

చేర్చుకుంటాం పరిమితంగా - సాధిస్తాం విజయాన్ని అపరిమితంగా
అని మరోమారు రుజువుచేసుకున్నాం.